బీఆర్ఎస్ అధినేతకు వివాహ ఆహ్వాన పత్రిక

నేరేడ్‌మెట్ : తమ కుమారుడి వివాహానికి రావాల్సిందిగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను నేరేడ్‌మెట్ డివిజన్‌కు చెందిన మాజీ కార్పొరేటర్ దంపతులు శ్రీదేవి హన్మంతరావులు ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డితో కలిసి శనివారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తాం

మల్కాజిగిరి, నవంబర్ 23: డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ అన్నారు. శనివారం వెస్ట్ వెంకటాపురంలోని శివాలయం ఓపెన్ నాలా నుంచి మురుగు నీరు రోడ్లపైన పారుతున్నట్లు ఫిర్యాదులు రావడంతో అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ జీఎం సునీల్, డీజీఎం సాంబయ్య, మేనేజర్ కృష్ణమాచారి, శేఖర్, లోకేష్, వరప్రసాద్, సత్యనారాయణ, విజయ, కిరణ్, సుధాకర్, అమృత తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు అండగా ఉంటాం

నేరేడ్‌మెట్ 23: నియోజకవర్గంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అండగా ఉంటామని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామయాదవ్ అన్నారు. ఇటీవల ఓ పత్రికలో పనిచేస్తున్న జాన్ పక్షవాతంతో నిమ్స్‌లో చికిత్స పొంది శనివారం ఇంటికి చేరుకున్నాడు. శనివారం తన నివాసానికి చేరుకుని జాన్ ఆరోగ్య పరిస్థితి కార్పొరేటర్ అడిగి తెలుసుకున్నారు. తన వంతు సహాయం రూ.15000 నగదు ఆర్థిక సహాయాన్ని అందించారు.

డంపింగ్ యార్డును తొలగించాలి

జెడ్పీకి వినతి పత్రం అందజేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

మల్కాజిగిరి: మచ్చబొల్లారంలోని హిందూ శ్మశానవాటిక నుంచి డంపింగ్ యార్డ్‌ను తొలగించాలని మచ్చబొల్లారం రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆర్‌డబ్ల్యూఏ) జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సభ్యులు డిమాండ్ చేశారు. శనివారం జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్‌ను కలిశారు. డంపింగ్ యార్డ్‌తో ఎదురవుతున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వ్యర్థాలు వేయడం వల్ల దుర్గంధంతో చుట్టుపక్కల ఉన్న కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. డంపింగ్ యార్డును వెంటనే ఇక్కడి నుంచి తొలగించాలని వినతి పత్రాన్ని సమర్పించారు. జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్ పడాల,అధ్యక్షుడు ఉదయ్‌ప్రకాశ్, ఉపాధ్యక్షుడు వీరేందర్, కోశాధికారి శ్రీకాంత్‌రెడ్డి,అమరేందర్‌రెడ్డి,రాజశేఖర్‌రెడ్డి, దయాసాగర్‌రావు, రామకృష్ణారావు, షేక్‌ఖాజా ఉన్నారు.

నాలాలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టొద్దు

పలు బస్తీల్లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పర్యటన

వినాయకనగర్ డివిజన్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు

నేరేడ్‌మెట్ నవంబర్ 23: బాక్స్ డ్రైన్లను ఆక్రమించి నిర్మాణాలు, నాలాలను ఆక్రమించి బహుళ అంతస్తులు ఎవరు నిర్మించినా వారిని ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హెచ్చరించారు. శనివారం వినాయకనగర్ డివిజన్ పరిధిలోని జేకే కాలనీ, వడ్డెరబస్తీల్లో బాక్స్ డ్రైన్‌ను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ 50 గజాలలోపు ఇండ్లల్లో బాక్స్ డ్రైన్ నిర్మాణాలను ప్రత్యామ్నాయ మార్గం నుంచి నిర్మించేలా మ్యాపింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ సత్యలక్ష్మి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

అయ్యప్ప పడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

మల్కాజిగిరి: ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ సిఫెల్ కాలనీలో శనివారం నిర్వహించి అయ్యప్ప పడి పూజలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖరెడ్డి పాల్గొనిఅయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు.

ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

శామీర్‌పేట, నవంబర్ 23: ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులకు సమానమని పేట్‌బషీర్‌బాగ్ ఏసీపీ రాములు అన్నారు. శామీర్‌పేటలోని రామాలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల కేసును త్వరగా ఛేదించవచ్చునన్నారు. అనంతర శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో దత్తత్రేయ స్వామి ఆలయాన్ని ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట సీఐ శ్రీనాథ్, ఎస్ఐలు హారిక, ధశరథ్, శామీర్‌పేట కట్ట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ అశోక్, గ్రామస్తులు ఆనంద్‌గౌడ్, గోపాల్, లక్ష్మారెడ్డి, రవి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

బిర్యానీలో బొద్దింక

మల్కాజిగిరి, నవంబర్ 23: బిర్యానీలో బొద్దింక రావడంతో కస్టమర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. శనివారం మధ్యాహ్నం అల్వాల్‌లోని యతి హౌజ్ హోటల్‌లో బిర్యానీలో బొద్దింక వచ్చిందని హోటల్ యాజమాన్యంపై కస్టమర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేస్తామని, హోటల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కస్టమర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మైనార్టీల అభ్యున్నతికి చేయూతనందిస్తాం

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి మైనార్టీ ప్రతినిధుల కృతజ్ఞతలు

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న మైనార్టీ ప్రతినిధులు

ఉప్పల్,నవంబర్ 23: మైనార్టీల సంక్షేమానికి తమ వంతు తోడ్పాటు అందిస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చిలుకానగర్ డివిజన్ మైనార్టీల కబరస్థాన్‌లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడంపై ఎమ్మెల్యే, కార్పొరేటర్‌కు శనివారం వారు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సత్కరించి, ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనులు త్వరలోనే ప్రారంభించి, సమస్యలు పరిష్కరించేలా చూస్తామన్నారు. ప్రజల అవసరాలు గుర్తించి, తగిన తోడ్పాటు అందిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల అభివృద్ధికి తగిన సహకారం అందిస్తామన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, బద్రుద్దీన్, ఎదుల కొండల్‌రెడ్డి, నర్సింగ్‌రావు, కొకొండ జగన్, శ్యామ్, తిరుమలేష్, రాజు, కబరస్థాన్ కమిటీ సభ్యులు అబ్బుబాయ్, హనీఫ్, షఫి, అల్తాఫ్, జలీల్, ఇబ్రహీం, పాషా, మహమూద్, బాబా పాల్గొన్నారు.

అయ్యప్ప పూడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

నాచారంలోని ఐలా ప్రాంతంలో శనివారం అయ్యప్ప స్వామి మహాపడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి భక్తులకు తమవంతు తోడ్పాటు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, గ్రేటర్ బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, విఠల్ యాదవ్, దాసరి కర్ణ, కట్ట బుచ్చన్న, లడ్డు శివ, పాల్గొన్నారు.

హాస్టళ్లలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

- విద్యార్థులు ఇబ్బందులు పడితే కఠిన చర్యలు
- హాస్టల్స్‌ను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

కీసరలోని ప్రభుత్వ హాస్టల్‌లో భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

కీసర, నవంబర్ 23: ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. మండలంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ హాస్టల్స్‌ను శనివారం జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్స్‌లోని వంటశాల,స్టోర్‌రూంను, భోజనశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇబ్బందులు పడినట్లు తెలిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్‌కుమార్,సంబంధితఅధికారులు ఉన్నారు.

మతసామరస్యాన్ని పాటించాలని కేవీ విద్యార్థుల ర్యాలీ

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 23: కుల, మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెదులుతు మత సామరస్యాన్ని పాటించాలని ఎన్ఎఫ్‌సీనగర్ కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ ఎన్. హరిప్రసాద్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సీనగర్ లోని కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు మతసామర్యసం వారోత్సవాల్లో భాగంగా శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లకార్డులు ధరించి నినాదాలు చేశారు. కార్యక్రమంలో విద్యాలయ ఆధ్యాపకులు పాల్గొన్నారు.

ఎదులాబాద్‌ను సందర్శించిన ఒడిస్సా ఎస్ఐఆర్‌డీ సిబ్బంది

దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని సందర్శించి వివరాలు తెలుసుకుంటున్న ఒరిస్సా ఎస్ఐఆర్‌టీ సిబ్బంది తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 23: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా చేపడుతున్న పనులను ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ఎస్ఐఆర్‌డీ సిబ్బంది శనివారం పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాబాద్ గ్రామంలోని దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని సందర్శించి వారు పొందుతున్న శిక్షణను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాంబశివరావు మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం చేపట్టిన వివిధ కార్యక్రమాలను వివరిస్తూ వాటి విజయవంతానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు. దివ్యాంగుల పునరావాస కేంద్రంలోని 35 మంది చిన్నారులకు ఫిజియోథెరఫిస్ట్, స్పీచ్ థెరఫిస్ట్ శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో ఒరిస్సా ఎస్.ఐ.ఆర్.డీ సిబ్బంది ప్రమోద్ కుమార్, సంపత్ రావు, సోనాధ్, సుద్రర్, జ్యోతి, సరస్వతి, ఆశితోష్ మిశ్రా, డీపీఎంలు సురేఖ, ప్రభాకర్, ఎంపీటీవో గీతారెడ్డి, ఎంపీవోరవి కుమార్, ఏపీఎంలు మాధురి,తౌర్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచాలి

మేడ్చల్, నవంబరు 23: మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచాలని మేడ్చల్ పురపాలక సంఘం చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులకు సూచించారు. మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి పన్ను, నీటి పన్ను వసూలు చేయాలని, నూతన నిర్మాణాలకు ఇంటి నంబర్లు కేటాయించాలని, ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల ద్వారా మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచాలన్నారు. ప్రతి ఆర్థిక సంవత్సరం ప్రారంభ దశలోనే పన్ను చెల్లిస్తే రాయితీ పొందే అవకాశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. సకాలంలో పన్నులు చెల్లించడం ద్వారా అదనపు రుసం చెల్లించాల్సిన అవసరం లేదనే విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు. వ్యాపారస్తులందరూ ట్రేడ్ లైసెన్స్‌లు కల్గి ఉండాలని, వ్యాపారం నిర్వహిస్తే జరిమానాలు విధించడంతో పాటు చట్టపరమైన చర్యలకు తీసుకుంటామని ఈ సందర్భంగా చైర్‌పర్సన్ హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లతో సమావేశం నిర్వహిస్తున్న చైర్‌పర్సన్ దీపికారెడ్డి

వ్యక్తిగత పరిశుభ్రతోనే ఆరోగ్యం

మేడ్చల్:వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని వైద్య నిపుణురాలు డాక్టర్ మధురాణి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం వ్యక్తి పరిశుభ్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు.కార్యక్రమంలోఅధ్యాపకులు,విద్యార్థులు ఉన్నారు.

ప్రజా సమస్యలపై సంఘటితంగా పోరాడుదాం

జవహర్‌నగర్, నవంబర్ 23: ప్రజా సమస్యలపై సంఘటితంగా పోరాడుదామని, డంపింగ్‌యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకోద్దామని ఇష్టు శ్రామిక స్పందన జాతీయ కార్యదర్శి షేక్‌షావలి అన్నారు. సీపీఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలో ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ అమరులైన ఉద్యమకారులకు సంస్మరణ సభను నిర్వహించారు. అనంతరం సంతాప సూచకంగా మౌనం పాటించి అమరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల హక్కుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్, వెంకటేష్, రాషిద్ ద్రావిడ, యమునా, సరిత, రమేష్, మైసయ్య పాల్గొన్నారు.

వృద్ధులకు ఎన్‌సీసీ విద్యార్థుల సేవలు

వృద్ధులతో మాట్లాడుతున్న ఎన్‌సీసీ విద్యార్థులు

ఉప్పల్, నవంబర్ 23: నాచారంలోని సెయింట్ పీటర్స్ మోడల్ స్కూల్ ఎన్‌సీసీ జూనియర్ డివిజన్, జూనియర్ వింగ్ విద్యార్థులు కలిసి బోయగూడలోని వయోవృద్ధుల గృహ సందర్శన చేపట్టారు. ఈ మేరకు వారితో కలిసి తమ భావోద్వేగాలను, అప్యాయతను పంచుకున్నారు. వారితో కలిసి సంభాషణలు, కథలను వింటూ, కొత్త విషయాలను తెలుసుకుంటూ, వారితో నవ్వులు పూయించి, ఆనంద క్షణాలను అందించే కార్యక్రమాలు చేపట్టారు. ఈ మేరకు వారికి పలు సేవలు చేపట్టారు. ఎన్‌సీసీ విద్యార్థులు తయారు చేసిన గ్రీటింగ్ కార్డులు వృద్ధులకు అందించారు. ఈ కార్యక్రమంలో 39 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

శామీర్‌పేట,నవంబర్ 23: విద్యార్థులు చిన్ననాటి నుంచి చదువుతో పాటు నాయకత్వ లక్షణాలను అలవరచుకోవాలని ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి అన్నారు. శ్రీవిజ్ఞాన భారతీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ తూంకుంటలో స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్-3 కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఎస్ఎల్‌ఎస్-3లో విద్యార్థులు చేపట్టిన ప్రదర్శనలు, నృత్యాలు ఎంతగానో ఆటకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు, పాఠశాల కరస్పాండెంట్ గొనె హనుమంత్‌రెడ్డి, రాజపేట మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు వినోద్‌జాదవ్, మండల కార్యదర్శి కృష్ణారెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ జంగారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వంశీగౌడ్, ప్రధానోపాధ్యాయురాలు సంతీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 23: విద్యుత్ సమస్యలు లేని మున్సిపాలిటీగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. మున్సిపాలిటీలో నూతనంగా విలీనమైన గ్రామాలు ఘనపూర్, అవుషాపూర్, అంకుషాపూర్ గ్రామాల్లో సొంత ఖర్చుతో వీధి దీపాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు గోపాల్ రెడ్డి, రూప్‌సింగ్ నాయక్ నాయకులు సంజీవరెడ్డి, పరమేష్ గౌడ్, మాధవరెడ్డి, వామన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జోనల్ కమిషనర్ పర్యటన

ఉప్పల్, నవంబర్ 23: ఉప్పల్‌లోని పలు ప్రాంతాల్లో ఎల్బీనగర్ జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ శనివారం పర్యటించారు. ఈమేరకు కాలనీలలో పర్యటించి, సమస్యలు తెలుసుకున్నారు. ఉప్పల్ డివిజన్‌లోని దేవేందర్‌నగర్, ఇందిరానగర్, శేషసాయినగర్, పద్మావతినగర్, తదితర ప్రాంతాలలో సమస్యలు పరిశీలించారు .ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రజితారెడ్డి, డీసీ ఆంజనేయులు, ఈఈ హరిలాల్, తదితరులు పాల్గొన్నారు.

మాలల సింహ గర్జన గోడ పత్రిక ఆవిష్కరణ

కీసర, నవంబర్ 23: డిసెంబర్ 1వ తేదీన నిర్వహించే మాలల సింహ గర్జన గోడ పత్రికను మండలం చీర్యాల్ గ్రామంలో మాల మహానాడు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగ్‌రావు, మాల సంఘం సీనియర్ నాయకులు అర్జున్, జిల్లా కన్వీనర్ పరుశురాం, ప్రవీన్, మండల మాల సంఘం ముఖ్య నాయకుల సమక్షంలో శనివారం ఆవిష్కరించారు.

మురుగు నీటి సమస్యను పరిష్కరిస్తాం

మల్కాజిగిరి, నవంబర్ 23: మురుగు నీటి సమస్యను పరిష్కరిస్తామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం రాంనగర్ కాలనీలో పర్యటించి మురుగు నీటి సమస్యను స్థానికుల నుంచి కార్పొరేటర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఆఫీసర్ కృష్ణ చారి, ఏఈ అభిషేక్, రామారావు, రాఘవరెడ్డి, రాజశేఖర్, బాల సుబ్రమణ్యం, ప్రకాష్, గంగాభవాని, విజయలక్ష్మి, బాలాజీ, సాయి, శరణ్‌గిరి, ప్రేమ్‌కుమార్, సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మహాదానం

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 23: రక్తదానం మహాదానమని నాగారం మున్సిపాలిటీ కమిషనర్ భాస్కర్‌రెడ్డి అన్నారు.రాంపల్లిలోని కేజేఆర్ కళాశాలలో శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, హైదరాబాద్ పారిశ్రామిక వేత్తల విభాగం సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు.120 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కె.గోవిందరెడ్డి, డైరెక్టర్ ప్రొఫెసర్ రమణరావు, ప్రిన్సిపాల్ విజయకుమార్, నాగరాజు, సింధూజ, రాజశేఖర్, శిల్పిక పాల్గొన్నారు.

సీఎంసహాయనిధి చెక్కుల పంపిణీ

ఘట్‌కేసర్,నవంబర్23: మున్సిపాలిటీకి చెందిన ఎల్ల చిన్న రూ.19వేల,500.విఘ్నేష్ రూ.12,500 సీఎం సహాయనిధి చెక్కులను చైర్మన్ కొండల్‌రెడ్డి శనివారం అందజేశారు.

క్రీడలు,చదువుకు ప్రాధాన్యతనిస్తున్న 'సీఆర్‌పీఎఫ్'

జవహర్‌నగర్, నవంబర్ 23: 42స్కూల్స్... 370మంది అథ్లెటిక్స్ క్రీడాకారులతో సీఆర్‌పీఎఫ్ ప్రాంగణమంతా సందడిగా సాగింది. క్రీడలు, చదువుకు సమప్రాధాన్యతను సీఆర్‌పీఎఫ్ పాఠశాల ఇస్తుందని సీఆర్‌పీఎఫ్ గ్రూప్ సెంటర్ డీఐజీపీ అనిల్‌మింజ్ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని సీఆర్‌పీఎఫ్ పాఠశాలలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలను డీఐజీపీ అనిల్‌మింజ్, ప్రిన్సిపాల్ డి. అపర్ణ శనివారం పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఐజీపీ అనిల్‌మింజ్ హాజరై మాట్లాడారు.ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ కూరపాటి రాజశేఖర్ తెలిపారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమాండెంట్ జనార్దన్ ఉపాధ్యాయ్, హెడ్ మిసెస్ ఆశాజీకుమార్, వైస్ ప్రిన్సిపాల్ హరిశంకర్, అశోక్, కుమార్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, వినోద్, మన్మదరావు, సబీనా, కిశోర్‌కుమార్, వెంకట్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలి

శామీర్‌పేట, నవంబర్ 23 : విద్యార్థులు విద్యతో పాటు సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇష్రత్ అన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగీ కళాశాల జగద్గిరిగుట్ట(శామీర్‌పేట)లో శనివారం ఎన్‌సీసీ డే నిర్వహించారు. ఎన్‌సీసీ సీటీవో ఆధ్వర్యంలో 1టీ గర్ల్స్ బీఎన్ ఎన్‌సీసీ సికింద్రాబాద్ విద్యార్థులతో కలిసి కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చేత, ఎన్‌సీసీ సీటీవో స్రవంతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చీర్యాల్‌లో సత్యనారాయణ వ్రతాలు

కీసర, నవంబర్ 23: కార్తీకమాసోత్సవంలో భాగంగా శనివారం చీర్యాల్ ఆలయంలో భక్తులు సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు.అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నదానంచేశారు. కీసరగుట్ట భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి శనివారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని భక్తులు నిర్వహించారు. కీసరగుట్ట ఆలయంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి అహ్మద్‌గూడ నివాసి సంతోష్‌గౌడ్ రూ. 70వేల విలువ చేసే వంట సామగ్రిని విరాళంగా అందించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ, ఆలయ కార్యనిర్వాహణాధికారి సుధాకర్‌రెడ్డి,భక్తులు పాల్గొన్నారు.

వ్యక్తిపై హత్యాయత్నం

మేడ్చల్, నవంబర్ 23: వ్యక్తిపై హత్యాయత్నానికి పాల్పడిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం అలస్యంగా వెలుగు చూసింది. స్థానికుల కథనం ప్రకారం..మునీరాబాద్ గ్రామానికి చెందిన భరత్ ప్రైవేటు కంపెనీలో పని చేస్తున్నాడు. శుక్రవారం రాత్రి తను విధులు ముగించుకుని తన స్నేహితులతో కలిసి ఇంటికి వస్తున్నాడు. ఈ క్రమంలో మునీరాబాద్ చౌరస్తాలోని శివాజీ విగ్రహం వద్ద ఉన్న పాన్‌షాప్ వద్ద తన స్నేహితుడు ఓంకార్‌తో భాను, ధన్‌రాజ్, శ్రవణ్ ముగ్గురు వ్యక్తులు గొడవ పడుతున్నారు. గొడవను అడ్డుకోబోయిన భరత్‌పై దాడి చేయడంతో భరత్ అన్న విఠల్‌గౌడ్ ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. సంఘటన స్థలం చేరుకున్న విఠల్‌గౌడ్ ముగ్గురు వ్యక్తులకు గొడవ కారణమేమిటని అడిగి తెలుసుకుంటుండగా పక్కనే ఉన్న ధన్‌రాజ్ తన ఇంట్లో నుంచి కత్తిని తెచ్చి విఠల్‌పై హత్యాయత్నం చేశాడు. విఠల్‌ను 108లో దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మేడ్చల్, నవంబరు 23: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయ 11కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ నిర్వహణ పనుల దృష్ట్యా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం విధించనున్నట్టు పట్టణ ఏఈ రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆ ఫీడర్ పరిధిలో ఉన్న చెక్‌పోస్టు, పారిశ్రామిక వాడ, సీఎంఆర్ కళాశాల,సుతారిగూడకు ఉదయం 10.